ChimataMusic.com

# చిటపట చినుకుల మేళం.. తడిపొడి తపనల తాళం

**చిటపట చినుకుల మేళం..**

**చిత్రం: ముద్దుల కొడుకు (1979)**

**పాడినవారు: S P బాలు, P సుశీల**

**గీత రచయిత: వేటూరి**

**సంగీతం: K V మహదేవన్**

---

**పల్లవి:**

చిటపట చినుకుల మేళం.. తడిపొడి తపనల తాళం

చిటపట చినుకుల మేళం.. తడిపొడి తపనల తాళం

జోరు మీద మోగింది జోడు సన్నాయి మేళం..

జోరు మీద మోగింది జోడు సన్నాయి మేళం

అందమైన అనుభవాలకు ఇదే ఆది తాళం!!

చిటపట చినుకుల మేళం.. తడిపొడి తపనల తాళం

చిటపట చినుకుల మేళం.. తడిపొడి తపనల తాళం

జోరు మీద మోగింది జోడు సన్నాయి మేళం..

జోరు మీద మోగింది జోడు సన్నాయి మేళం

అందమైన అనుభవాలకు ఇదే ఆది తాళం!!

చిటపట చినుకుల మేళం.. తడిపొడి తపనల తాళం

**చరణం 1:**

వాన చినుకు కాటేస్తే.. వయసు నిన్ను వాటేస్తే

వలపుటేరు పోటొస్తే.. వరద గట్లు తెగుతుంటే!!

వాన చినుకు కాటేస్తే.. వయసు నిన్ను వాటేస్తే

వలపుటేరు పోటొస్తే.. వరద గట్లు తెగుతుంటే!!

ముద్ద ముద్దగా తడిసి.. ముద్దు ముద్దుగా కలిసి

ముద్ద ముద్దగా తడిసి.. ముద్దు ముద్దుగా కలిసి

ఇద్దరమూ ఒక్కదనం ఇచ్చి పుచ్చుకుంటుంటే!!

తహ తహ తహ తహ తహ తహలో

తహ తహ తహ తహ తహ తహలో!!!!

చిటపట చినుకుల మేళం.. తడిపొడి తపనల తాళం

చిటపట చినుకుల మేళం.. తడిపొడి తపనల తాళం

**చరణం 2:**

వడగళ్ళ వానలో.. వడగాలి దెబ్బలు

మనసున్న కళ్ళకే.. మసకేసే మబ్బులు

వడగళ్ళ వానలో.. వడగాలి దెబ్బలు

మనసున్న కళ్ళకే.. మసకేసే మబ్బులు

బిగిసే కౌగిళ్ళలో.. ఒకటే తబ్బిబ్బులు

బిగిసే కౌగిళ్ళలో.. ఒకటే తబ్బిబ్బులు

వయసున్న వాళ్ళకే.. వల్లమాలిన జబ్బులు!!

తహ తహ తహ తహ తహ తహలో
తహ తహ తహ తహ తహ తహలో!!!!

చిటపట చినుకుల మేళం.. తడిపొడి తపనల తాళం
ఆ.. ఆ.. చిటపట చినుకుల మేళం.. తడిపొడి తపనల తాళం

## చరణం 3:

చలిమంటై సెగపెడుతుంటే.. చెలి జంటై సగమౌతుంటే..
చలిమంటై సెగపెడుతుంటే.. చెలి జంటై సగమౌతుంటే..
మనకోసం ప్రతి మాసం మాఘమాసమైపోతుంటే!!

మన ఇద్దరి మధ్యన ఏదో.. హద్దు వద్దు వద్దంటుంటే..
మన ఇద్దరి మధ్యన ఏదో.. హద్దు వద్దు వద్దంటుంటే..
ఈ వద్దుకు అర్థం మారి మన హద్దులు రద్దౌతుంటే!!

తహ తహ తహ తహ తహ తహలో
తహ తహ తహ తహ తహ తహలో!!!!

చిటపట చినుకుల మేళం.. తడిపొడి తపనల తాళం
జోరు మీద మోగింది డోలు సన్నాయి మేళం..
జోరు మీద మోగింది డోలు సన్నాయి మేళం
అందమైన అనుభావాలకు ఇదే ఆది తాళం!!

చిటపట చినుకుల మేళం.. తడిపొడి తపనల తాళం
చిటపట చినుకుల మేళం.. తడిపొడి తపనల తాళం!!